## సమన్వయంతో పని చేయాలి..


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 29 : సమన్వయంతో పని చేస్తూ పట్టణ వాసులు ఎదుర్కొంటు న్న సమస్యల పరిష్కారానికి మార్గం చూపాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గురువారం నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ ప్రేమేందర్‌తో కలిసి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో భాగంగా ప్రవేశపెట్టిన అజెండా ప్రకారం చర్చ కొనసాగింది. సభ్యు లు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురాగా.. వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చ ర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి పుర అధికారులతోపాటు సంబంధిత శాఖల అధికారులు హాజరు కావాల్సిన అవసరముందన్నారు. సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజా నీ, కమిషనర్ ఖమర్ అహ్మద్ పాల్గొన్నారు.

## ఒత్తిడికి గురి కావద్దు..

ఏఎస్‌డబ్ల్యూవో నారాయణరెడ్డి


విద్యార్థులతో మాట్లాడుతున్న ఏఎస్‌డబ్ల్యూవో నారాయణరెడ్డి

ఎదులాపురం, ఫిబ్రవరి 29 : పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, ఒత్తిడికి గురికావద్దని ఏఎస్‌డబ్ల్యూవో నారాయణరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ సమీకృత వసతి గృహంలో పదో తరగతి, ఇంటర్ పరీక్షల విద్యార్థులకు మధ్యాహ్నం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగా చేరుకుని, ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా రాయాలని సూచించారు. ఈ ఓరియంటేషన్ కార్యక్రమానికి న్యాయవాది రమేశ్, పిల్లల మానసిక వైద్య నిపుణుడు సూర్యవరప్రసాద్, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రమేశ్, సూపరింటెండెంట్లు పూర్ణచందర్‌రావు, అర్చన, హెచ్‌డబ్ల్యూవోలు గంగాదేవి, జయమ్మ,రాధ, రోహిణి పాల్గొన్నారు.

# సోయా రైతుల నిరీక్షణ

### నాలుగు రోజులుగా మార్కెట్ యార్డులోనే ఎదురుచూపులు

- మార్క్‌ఫెడ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా యార్డుల్లోనే జాగారం
- వాహన కిరాయి, కూలీలు, భోజనానికి తడిసిమోపెడవుతున్న ఖర్చులు
- ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించి నష్టపోతున్న రైతులు
- వారం రోజుల తర్వాత కొనుగోలు చేస్తాం..: అధికారులు


ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో సోయాబిన్ ఉత్పత్తులు

ఆదిలాబాద్, ఫిబ్రవరి 29(నమస్తే తెలంగాణ) : ఆదిలాబాద్ జిల్లాలో మార్క్‌ఫెడ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు నష్టపోవాల్సిన దుస్థితి నెలకొన్నది. రైతుల వద్ద నిల్వ ఉన్న 1.50 లక్షల క్వింటాళ్ల సోయాను కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ప్రాథమిక సహకార సంఘాల ద్వారా మార్కెట్ యార్డుల్లో సేకరిస్తున్నట్లు తెలిపారు. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు కూడా కొనుగోళ్లను ప్రారంభించారు. దీంతో రైతులు తమ వద్ద ఉన్న పంటను విక్రయించడానికి మార్కెట్ యార్డుకు తీసుకొచ్చారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు భారీగా పంటను తీసుకొచ్చిన రైతులు తమకు మద్దతు ధర లభిస్తుందని ఆశపడ్డారు. పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకుని, సోయాబిన్‌ను సంచుల్లో నింపిన తర్వాత అధికారులు కాంటా వేయడానికి నిరాకరించారు. దీంతో రైతులు నాలుగు రోజులగా పంట కొనుగోలు చేయాలంటూ అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయింది.

### ప్రైవేట్ వ్యాపారులే దిక్కు

ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు రైతులు భారీగా పంట ఉత్పత్తులను తీసుకొచ్చారు. మార్కెట్‌లో నాలుగు రోజులుగా పడిగాపులు కాసిన రైతులకు ఖర్చులు బాగా పెరిగిపోయాయి. వాహనం, సంచులు నింపడానికి కూలీలు, భోజనం ఖర్చుతో పాటు రాత్రి, పగలు కాపలా కాయాల్సి వస్తున్నది. మార్కెట్ తెచ్చిన పంటను తిరిగి తీసుకెళ్లడానికి వాహనానికి, కూలీలకు మరోమారు డబ్బులు చెల్లించాల్సి వస్తున్నది. దీంతో చేసేదేమీ లేక ప్రైవేటు వ్యాపారులకు విక్రయించి నష్టపోతున్నారు. సోయాబిన్ మద్దతు ధర క్వింటాలుకు రూ.4,600 ఉండగా.. ప్రైవేటు వ్యాపారులు క్వింటాలుకు రూ.4,300 నుంచి రూ.4,500 చెల్లిస్తున్నారు. పంట నాణ్యత పేరిట క్వింటాలుకు నాలుగు కిలోల వరకు కోత విధిస్తున్నారు. ప్రభుత్వం పంట కొనుగోలు చేస్తుండడంతో తమకు మద్దతు ధర వస్తున్నదని ఆశపడ్డ రైతులకు మార్క్‌ఫెడ్ ద్వారా పంట కొనుగోలు చేయకపోవడంతో నిరాశే మిగిలింది.


మార్కెట్ యార్డులో సోయాబిన్ ఉత్పత్తులపైనే అలిసి నిద్రిస్తున్న రైతులు

### వారం రోజుల తర్వాత కొనుగోళ్లు..



ఆదిలాబాద్ జిల్లాలో రైతుల వద్ద నిల్వ ఉన్న 1.50 లక్షల క్వింటాళ్ల పంటను కొనుగోలు చేయడానికి మార్క్‌ఫెడ్ అధికారులు అనుమతి ఇవ్వడంతో సోయాబిన్ కొనుగోళ్లు ప్రారంభించాం. పంట కోతల సమయం 90 రోజులు దాటినందునా కేంద్ర మంత్రిత్వ శాఖ ఇందుకు అభ్యంతరం తెలిపింది. దీంతో అధికారుల సూచనల మేరకు పంట సేకరణ నిలిపివేశాం. కేంద్ర మంత్రిత్వ శాఖకు సోయాబిన్ కొనుగోలు విషయంలో లేఖను రాశాం. వారం రోజుల్లో అనుమతి వచ్చే అవకాశాలు ఉన్నాయి. అప్పుడే కొనుగోళ్లను ప్రారంభిస్తాం.

*- ప్రవీణ్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ మేనేజర్, ఆదిలాబాద్*


బాసర : కుక్కల దాడిలో గాయపడి చికిత్స కోసం దవాఖానకు వచ్చిన బాధితులు


కుంటాలలో కుక్కల స్వైర విహారం

# కుక్కలు బాబోయ్..

### నిర్మల్ జిల్లాలో కుక్కల బెడద

- దవాఖానలో చికిత్స పొందుతున్న బాధితులు
- ప్రాణాలు కోల్పోతున్న వన్యప్రాణులు, పశువులు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం



నిర్మల్, ఫిబ్రవరి 29(నమస్తే తెలంగాణ) : నిర్మల్ జిల్లాలో కుక్కల బెడద తీవ్రంగా ఉన్నది. పల్లెలతోపాటు పట్టణాల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. కుంటాల, నర్సాపూర్(జి), బాసర మండలాలతో పాటు భైంసా, నిర్మల్, ఖానాపూర్ పట్టణాల్లో విపరీతంగా ఉంది. పలువురు కుక్కల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. పశువులు, వన్యప్రాణులు కూడా కుక్కల దాడికి బలవుతున్నాయి. 396 పంచాయతీలు, మూడు మున్సిపాలిటీల పరిధిలో సుమారు 10 వేలకు పైగా కుక్కలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు.

### స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి..

పల్లెలతోపాటు పట్టణ ప్రాంతాల్లో కూడా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ప్రతి రోజు పదుల సంఖ్యలో జనం కుక్క కాటుకు గురై చికిత్స కోసం ఆసుపత్రులకు వస్తున్నారని వైద్యులు చెబుతున్నారు. నిర్మల్, ఖానాపూర్, భైంసా ఏరియా ఆసుపత్రుల్లో కుక్క కాటుకు గురైన వారు చికిత్స తీసుకునేందుకు క్యూ కడుతున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకుని యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ చేయిస్తే.. ప్రజలు కనీసం ప్రాణాంతక రేబిస్ వ్యాధి బారిన పడకుంటా ఉంటారంటున్నారు. జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కుక్కలకు వ్యాక్సినేషన్ చేయించడమే కాకుండా, పిచ్చి కుక్కలను లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### కుక్కల దాడి మచ్చుకు కొన్ని..

కుంటాల మండలంలోని పెంచికల్ పహాడ్ గ్రామంలో గుద్దేటి నర్సయ్య బైక్‌పై వెళ్తుండగా, ఒక్కసారిగా కుక్కల గుంపు వెంబడించడంతో ద్విచక్ర వాహనం పైనుంచి పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స పొందినప్పటికీ 15 రోజులపాటు మంచానికే పరిమితం కావాల్సి వచ్చింది.

- సూర్యాపూర్ గ్రామానికి చెందిన సుదర్శన్, మమత, గంగాప్రసాద్, శ్రీకాంత్‌లు కుక్కల దాడిలో గాయాలపాలయ్యారు.
- అందకూర్ గ్రామానికి చెందిన పోశెట్టితో పాటు కుంటాలలో తపాలా శాఖలో పని చేసే హైమద్, ఆకాశ్‌లు కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడ్డారు.
- లింబా(కే) గ్రామంలో కుక్కల గుంపు పశువులపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చగా, ఒక ఎద్దు మృతి చెందింది.
- వసంత పంచమి రోజున బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో కుక్కల మంద దాడికి పాల్పడడంతో దాదాపు 25 నుంచి 30 మంది భక్తులు, స్థానికులు గాయపడ్డారు.


పల్స్ పోలియోపై అవగాహన కల్పిస్తున్న వైద్యుడు శ్రీకాంత్

## పల్స్ పోలియోను సక్సెస్ చేయాలి..

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 29 : మార్చి 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇంద్రవెల్లి పీహెచ్‌సీ వైద్యుడు శ్రీకాంత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలోని సమావేశ మందిరంలో వైద్య సిబ్బందిలతోపాటు ఆశ వర్కర్లకు పల్స్ పోలియోపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంద్రవెల్లి పీహెచ్‌సీ పరిధిలో 6,156 కుటుంబాలు ఉండగా.. 30,956 మంది జనాభా ఉందని, ఇందులో 0 నుంచి ఐదేండ్లలోపు 3,841 మంది పిల్లలు ఉన్నారన్నారు. పీహెచ్‌సీ పరిధిలో రెండు రూట్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తామన్నారు. వైద్య సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి అవగహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సందీప్, హెల్త్ సూపర్‌వైజర్ జాదవ్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది లక్ష్మి, కాంత, తదితరులు పాల్గొన్నారు.

## గుడిహత్నూర్ ఎంపీపీ పీఠం

# బీఆర్ఎస్ కైవసం

- ఇద్దరు అభ్యర్థులకు సమానంగా ఓటింగ్
- లక్కీడ్రాలో ఎంపీపీగా కేంద్రె న్యాను
- ఎనిమిది మంది ఎంపీటీసీల హాజరు


గుడిహత్నూర్ ఎంపీపీగా కేంద్రె న్యాను ఎన్నికున్న బీఆర్ఎస్ నాయకులు


బీఆర్ఎస్ సంబురాల్లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

గుడిహత్నూర్, ఫిబ్రవరి 29 : గుడిహత్నూర్ ఎంపీపీ పదవిని బీఆర్ఎస్ కైవసం చేసుకున్న ది. మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ప్రిసైడింగ్ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎంపీపీ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి కేంద్రె న్యాను, కాంగ్రెస్ నుంచి పెందూర్ లలి త అధ్యక్ష పదవి కోసం పోటీలో ఉన్నారు. వీరిద్దరికి సమాన ఓట్లు వచ్చాయి. బీజేపీ స భ్యులు తటస్థంగా ఉన్నారు. దీంతో లక్కీ డ్రాలో బీఆర్ఎస్ అభ్యర్థి కేంద్రె న్యాను గెలుపొందడంతో ప్రిసైడింగ్ అధికారి వెంకటేశ్వర్లు అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీటీసీలు వత్సలాబాయి, శగీర్ ఖాన్, కాంగ్రెస్ ఎంపీటీసీ సభ్యు లు పెందూర్ లలిత, అంకతి సవిత, కృష్ణవేణి, బీజేపీ ఎంపీటీసీ సభ్యులు కోవ తులసీ, నాగర్‌గోజే భరత్ పాల్గొన్నారు. కాగా.. ఎంపీపీ కా ర్యాలయంలో మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు తిరుమల్ గౌడ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడిగా ఎన్నికైన కేంద్రె న్యానుకు శాలువాకప్పి సన్మానించారు. ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్నారు.

### బీఆర్ఎస్ సంబురాలు..

గుడిహత్నూర్ ఎంపీపీగా న్యాను గెలుపొందడంతో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ నుంచి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వరకు విజయోత్సవ ర్యాలీ తీశారు.

## ఉమ్మడి జిల్లాలో 1,295 డీఎస్సీ ఖాళీలు

మంచిర్యాల, ఫిబ్రవరి 29 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 1295 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పేర్కొంది. ఆదిలాబాద్ జిల్లాలో 324, ఆసిఫాబాద్‌లో 341, మంచిర్యాలలో 288, నిర్మల్ 342 పోస్టులను భర్తీ చేయనున్నది. జిల్లాల వారీగా డీఎస్సీ ఖాళీల భర్తీ వివరాలు ఇలా..

| పోస్టులు | ఆదిలాబాద్ | మంచిర్యాల | నిర్మల్ | ఆసిఫాబాద్ |
|---|---|---|---|---|
| స్కూల్ అసిస్టెంట్ పోస్టులు | 74 | 70 | 70 | 62 |
| ల్యాంగ్వేజ్ పండిత్‌లు | 14 | 16 | 4 | 25 |
| ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు | 2 | 3 | 4 | 2 |
| సెకండరీ గ్రేడ్ టీచర్లు | 209 | 176 | 236 | 234 |
| స్కూల్ అసిస్టెంట్(స్పెషల్ ఎడ్యుకేటర్స్) | 6 | 5 | 5 | 3 |
| సెకండరీ గ్రేడ్ టీచర్(స్పెషల్ ఎడ్యుకేటర్స్) | 19 | 18 | 23 | 15 |
| మొత్తం | 324 | 288 | 342 | 341 |

## విద్యార్థులు కష్టపడి చదవాలి..

### నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కుభీర్, ఫిబ్రవరి 29 : పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదవాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ.. పరీక్షలు సమీపిస్తుండడంతో బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. సమస్యలను ప్రత్యేక అధికారి వాణిని అడిగి తెలుసుకున్నారు. బడి సిబ్బంది డోర్స్, విండోస్, మరుగుదొడ్ల సమస్య ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సివిల్ వర్క్స మరమ్మతుల కోసం ఏఈ ప్రతిపాదనలు పంపాలని, వెంటనే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. వీరి వెంట జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ సోము, మండల విద్యాధికారి చంద్రకాంత్ ఉన్నారు.

### మెరుగైన వైద్య సేవలు అందించాలి..

భైంసా, ఫిబ్రవరి 29 : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. గురువారం ప్రభుత్వ ఏరియా దవాఖానను సందర్శించి మాట్లాడారు. వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం ఓపీ, రక్తనిధి, డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించారు. ముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షా కేంద్రాన్ని సందర్శించి సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఈయన వెంట డీసీహెచ్ దేవేందర్‌రెడ్డి, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ కాశీనాథ్, అనిల్, తహసీల్దార్ ప్రవీణ్, ఆర్ఐ కృష్ణ ఉన్నారు.

### సంక్షేమ పథకాలను అమలు చేయాలి..

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామంలో వంద శాతం అమలు చేయాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం భైంసా ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో అభివృద్ధి కార్యక్రమాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు చర్యలు చే పట్టాలని సూచించారు. వేసవి కాలంలో తా గునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్య లు తీసుకోవాలని, ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీరు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.డీఆర్‌డీవో విజయలక్ష్మి, డీఈవో రవీందర్‌రెడ్డి, డీపీవో శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఈ సందీప్ పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

## భక్తి మార్గమే మోక్ష మార్గం

- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్
- నూతన శివాలయంలో పూజలు

నేరడిగొండ, ఫిబ్రవరి 29 : భక్తి మార్గమే మోక్ష మార్గమని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కుంటాల జలపాతం రోడ్డులో గల శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణం ఓ గొప్ప కార్యమని, అలాంటిది సుధాకర్‌రెడ్డి దంపతులు ఆలయ నిర్మాణం వారి చేతుల మీదుగా పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని సూచించారు. ముందుగా ఆలయ ఆవరణలో నవగ్రహ, ధ్వజ, శిఖర, మందిర ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం సుధాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు.వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీకాంత్ భజన బృందం, భక్తులు పాడిన పాటలు భక్తులను పరవశింప చేశాయి.


భారీగా తరలివచ్చిన భక్తులు

## లేబర్ లైసెన్స్‌ను రెన్యూవల్ చేసుకోవాలి..

- 1,300 షాపుల యజమానులకు షోకాజ్ నోటీసులు జారీ
- గడువులోగా కట్టని వారిపై కోర్టులో చార్జిషీట్ దాఖలు చేస్తాం..
- అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజలింగు

ఎదులాపురం, ఫిబ్రవరి 29 : ఆదిలాబాద్ పట్టణంలోని వివిధ షాపులు, వ్యాపార సంస్థ ల లేబర్ లైసెన్స్‌ను వారం రోజుల లోపు రె న్యువల్ చేసుకోవాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజలింగు అన్నారు. ఈ మేరకు గురువా రం కార్మిక శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వినోద్‌తో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. 1,300 షాపుల యజమానులకు షోకాజ్ నోటీసులు జారీ చే శామన్నారు. నోటీసు జారీ చేసిన తేదీ నుంచి వారంలోగా లేబర్ లైసెన్స్ రెన్యువల్, పెండింగ్‌లో ఉన్న వాటిని చెల్లించాలని సూచించారు. గడువు ముగిసిన తరువాత లేబర్ యాక్ట్ ద్వారా కోర్టు నుంచి చార్టిషీట్ దాఖలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని దుకాణదారులు, వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### కరెంట్ షాక్‌తో ఒకరి మృతి

తాంసి(తలమడుగు), ఫిబ్రవరి 29 : తలమడుగు మండలంలోని సుంకిడికి చెందిన రేవని లక్ష్మన్న(31)విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు ఎస్సై ధనశ్రీ తెలిపారు. సుంకిడికి చెందిన రేవరి లక్ష్మన్న బుధవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో చేపలు పట్టడానికి ఉండం గ్రామ శివారులోని నల్లగుండ్ల మడుగు వద్దకు వెళ్లాడు. అక్కడ విద్యుత్ మోటర్ ద్వారా నీటిలోకి కరెంటు సరఫరా కావడంతో చేపలు పడుతున్న లక్ష్మన్నకు షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. భార్య రేవని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 29 : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్ర శాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యా ప్తంగా 30 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశా రు. మొత్తం 9,347 విద్యార్థులకు 8,885 మంది పరీక్షకు హాజరయ్యారు. 492 మంది గైర్హాజరయ్యారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీంద్రకుమార్ పేర్కొన్నారు.